01ATP01F_01ATP01F.qxd 01-06-2024 PM 10:36 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 02 జూన్ 2024 పేజీలు : 04

శాంతియుతంగా ఎన్నికల కౌంటింగే ధ్యేయం

విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకూడదు
కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట నిఘా
మొబైల్‌పార్టీలతో నిరంతర నిఘా
అనంతపురం డీఎస్పీ టివివి ప్రతాప్‌కుమార్

అనంతపురం, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటూ శాంతిభద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అనంతపురం డీఎస్పీ టివివి ప్రతాప్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 4వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌ను శాంతియుతంగా పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.

అనంతపురంలోని జెఎన్‌టియులో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. కౌంటింగ్ జరిగే ప్రాంతం నుంచి రెండు కిలోమీటర్ల పరిధిలో 144 సెక్షన్ సిఆర్‌పిసి అమల్లో ఉంటుందని అన్నారు. పోలీసుల అనుమతులు లేకుండా ఆయా రాజకీయ పార్టీల నాయకులు ర్యాలీలు, బహిరంగసభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని హెచ్చరించారు. వాటికి ఎలాంటి అనుమతులు ఉండవని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా బాణాసంచా కలిగి ఉండడం, అమ్మడం, కాల్చడం కూడా కలెక్టరు ఉత్తర్వుల మేరకు నిషిద్ధమని అన్నారు. గెలుపు ఓటములు సహజమని, ఎవరు కూడా ఒరిపైనొకరు కవ్వింపు చర్యలకు పాల్పడడం సరికాదని అన్నారు. ఒకరిని హేళన చేయడం, రెచ్చగొట్టడం వంటి చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. కౌంటింగ్ జరిగే ప్రదేశంలో సుమారు రెండు కిలోమీటర్ల వరకు హోటళ్లు, షాపులు మూసివేయాలన్నారు. అనంతపురం నగరంలో పలు చోట్ల సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్టంగా పెట్టామన్నారు. ఎవరైన హింసకు పాల్పడితే వారిపై రౌడీషీట్, పిడి యాక్టు, లేదా జిల్లా బహిష్కరణ చర్యలు చేపడుతామని అన్నారు. శాంతియుతంగా కౌంటింగ్ ప్రక్రియ ముగించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు

కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని డీఎస్పీ తెలిపారు. 23 లైన్ల బ్యారికేడ్లతో అడుగడుగునా నిఘాను పెట్టామన్నారు. మొత్తం 8 నియోజకవర్గాల ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు డిఐజి, ఎస్పీల ఆదేశాలతో పలు చర్యలు తీసుకున్నామని అన్నారు. మొత్తం మూడు గేట్లు ఏర్పాటు చేశామని అన్నారు. మొదటి గేటు సూపర్‌స్పెషాల్టీ ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేశామని, అక్కడ అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల ఎన్నికల కౌంటింగ్‌కు వచ్చే వారిని అనుమతిస్తామని అన్నారు. ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన గేట్-2లో శింగనమల, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల వారిని అనుమతిస్తామని చెప్పారు. మెయిన్ గేట్-1లో తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం నియోజకవర్గాల వారిని అనుమతిస్తామని అన్నారు. అధికారుల అనుమతి పొందిన వారిని మాత్రమే లోపలికి పంపిస్తామని తెలిపారు. కౌంటింగ్ జరిగే ప్రాంతంలో ఉన్న హోటళ్లను, షాపులను మూసివేయిస్తామని అన్నారు. చుట్టపక్కల ఉన్న కుటుంబాలకు కూడా నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. కౌంటింగ్ రోజున కొత్త వ్యక్తులను, బంధువులను ఇంట్లో ఉంచుకోరాదని హెచ్చరిస్తున్నట్టు తెలిపారు.

ప్రభాతవార్తతో మాట్లాడుతున్న అనంతపురం డీఎస్పీ ప్రతాప్‌కుమార్

ప్రత్యేక బృందాలతో పటిష్ట నిఘా...

అనంతపురం నగరంలో 8 మొబైల్‌పార్టీలు నిరంతరం గస్తీ కాస్తున్నాయని అన్నారు. నగరమంతా తిరుగుతూ నిఘా పడుతున్నాయని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలు, కాలనీలలో ఇప్పటికే నిఘాను ఉంచామని అన్నారు. ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని హెచ్చరికలు జారీ చేస్తున్నామని, శాంతిభద్రతలపై ప్రజల్లో భరోసాను కల్పిస్తున్నామని అన్నారు. భైరవనగర్, రేణుకానగర్, ఆర్టీవో పరిసర ప్రాంతాలు, రుద్రంపేట, చంద్రబాబునగర్ కొట్టాలు, బిందెలకాలనీ, నాయక్‌నగర్, జనశక్తి నగర్, ఎన్టీఆర్ కాలనీ, 23వ వార్డులోని పలు కాలనీల్లోను, సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టామని అన్నారు. నగరంతో పాటు కౌంటింగ్ జరుగు ప్రాంతాల్లో 8 మొబైల్ పార్టీలు నిరంతరం గస్తీ చేపడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిసి కెమెరాలతో పాటుమ అదనంగా 84 సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామన్నారు. పలు ప్రాంతాల్లో పికెట్ నిర్వహించామని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించే ఇద్దరిపై కూడా జిలా ్ల బహిష్కరణ చేశామన్నారు.

సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదు...

కౌంటింగ్ జరగనున్న సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఎలాంటి సమావేశాలు, ర్యాలీలు, విజయోత్సవ ర్యాలీలు చేపట్టరాదని హెచ్చరించారు. టపాసులు అమ్మడ ం, కొనడం, కాల్చడం కూడా నిషిద్ధమని అన్నారు. అక్రమంగా టపాసులు అమ్ముతున్న వారిపై 3 కేసులు నమోదు చేశామని అన్నారు. నగరంలోని లాడ్జ్‌లను నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఫ్యామిలీకి మాత్రమే రూములు కేటాయించాలని, అత్యవసర, వ్యాపార నిమిత్తం వచ్చిన వారికి మాత్రమే లాడ్జ్‌లలో రూములు కేటాయించాలని ఆయా యజమానులకు ఆదేశించామని అన్నారు. కొత్త వ్యక్తులకు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి రూముల కేటాయింపులు ఆపాలని ఆయా లాడ్జ్‌ల యజమానులకు తెలిపినట్టు చెప్పారు.

ప్రజలు శాంతియుతంగా ఉండాలి

శాంతియుతంగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అనంతపురం నగర ప్రజలు అధికారులకు సహకరించాలని అనంతపురం డీఎస్పీ టివివి ప్రతాప్‌కుమార్ తెలిపారు. ప్రజలు ఇంట్లోనే ఉండాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురు వ్యక్తులకు మించి ఒకే చోట గూమిగూడి ఉండడం నేరమని అన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, ఒకరిని హేళన చేయడం, ఘర్షణలకు పాల్పడడం వంటి పనులు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఏవైన సమస్యలు ఉంటే ప్రజలకు తమకు తెలియజేయాలని కోరారు.

సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘా

నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ సిఐ ఆర్.ప్రతాప్‌రెడ్డి

అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టినట్టు సిఐ ఆర్.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా చంద్రబాబునగర్ కొట్టాలు, రుద్రంపేట ప్రాంతాల్లో మొబైల్‌పార్టీలతో నిఘాను ఉంచామని అన్నారు. 144 సెక్షన్ అములో ఉందన్నారు. ఎక్కువ మంది ఒకే చోట గూమికూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికూ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి భద్రతపై ప్రజలకు భరోసా కల్పించామని అన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలు, సభలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

కవ్వింపు చర్యలకు పాల్పడితే చర్యలు

ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ సిఐ రెడ్డప్ప

ఒన్‌టౌన్‌పరిధిలోని పలు ప్రాంతాల్లో నిఘాను తీవ్రతరం చేశామని సిఐ రెడ్డప్ప తెలిపారు. సిసి కెమెరాలు, డ్రోన్లతో నిఘా పెట్టామన్నారు.

బిందెలకాలనీ, భైరవనగర్, ఎన్టీఆర్ నగర్, రాణినగర్ తదితర ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని బైండోవర్ చేశామన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకూడదని అన్నారు. ఎవరైన అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నారు. అనుమనాస్పదంగా వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

4న జెఎన్‌టియులో 8 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాలకు కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్‌పి గౌతమిశాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్‌పి గౌతమిశాలి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 1 ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్ పరిధిలోని పార్లమెంట్, 8 నియోజకవర్గాల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై శనివారం కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవనంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్‌పి గౌతమిశాలిని విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జెఎన్‌టియు మెయిన్ బిల్డింగ్‌లో తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాలకు ఈసిఈ డిపార్ట్‌మెంట్‌లో కౌంటింగ్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌లో ఉరవకొండ, శింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల కౌంటింగ్ జెఎన్‌టియులో జరిగే కౌంటింగ్‌కు ఏజెంట్లు 7 గంటలలోపల రావాలన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్‌ను కౌంటింగ్ చేస్తామని ఆరగంట అనంతరం ఈవిఎం కౌంటింగ్ చేపడతామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేశామన్నారు. 113 అభ్యర్థులు, 2,236 పోలింగ్ కేందాల సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లా ఎస్‌పి గౌతమిశాలిని మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పూర్తి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ నెల 4న జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో వుందన్నారు. జెఎన్‌టియు బిల్డింగ్ చుట్టుపక్కల వున్న ఇళ్లకు నోటీసులు ఇచ్చామన్నారు. ఐడి కార్డు లేకుండా ఏజెంట్లను లోపలికి అనుమతించమన్నారు. 4న అత్యవసరమైతే తప్ప ఎవరు బయటకు రాకూడదన్నారు. జిల్లాలో ఎన్నికల పోలింగ్ తరువాత ఆరు వేల మంది బైండోవర్ అయ్యారన్నారు. కౌంటింగ్ రోజున జిల్లాలో బయటి వ్యక్తులు వుండకూడదని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశామన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని ఎస్‌పి పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమి గెలుపులు సహజమేనని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహనం పాటించి అధికారులతో సమన్వయంగా వుండాలని జిల్లా ఎస్‌పి అన్నారు.

కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు

అభ్యర్థులు,రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కమార్

హాజరైన అధికారులు, అభ్యర్థులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 1 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలు-2024పై అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కౌంటింగ్ కోసం జెఎన్‌టియులో పార్లమెంట్ నియోజకవర్గం, 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెఎన్‌టియు మెయిన్ బిల్డింగ్, ఈసిఈ డిపార్ట్‌మెంట్ బిల్డింగ్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌లో కౌంటింగ్ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 4వతేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. అనంతపుంర అర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా మనీష్‌సింగ్, ఉరవకొండ, కళ్యాణదుర్గం, శింగనమల అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా సి.అజయ్‌నాథ్ ఝు, రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి అజయ్‌కుమార్‌ను కౌంటింగ్ అబ్జర్వర్లుగా నియమించడం జరిగిందన్నారు. కౌంటింగ్‌కు ఒక ముందు స్ట్రాంగ్ రూమును తెరవడం జరుగుతుందని మంగళవారం ఉదయం 6.30 గంటల తరువాత అభ్యర్థులు, చీఫ్ ఏజెంట్లు అందుబాటులో వుండాలన్నారు. తాడిపత్రి ఆర్‌ఒ రాంభూపాల్‌రెడ్డి ఆరోగ్యం సరిగా లేక సెలవు పెట్టడంతో ఆయన స్థానంలో తాడిపత్రి రిటర్నింగ్ అధికారిగా శిరీషను ప్రభుత్వం నియమించిందన్నారు. ఓట్ల లెక్కింపులో మొదట పోస్టల్ బ్యాలెట్‌ని లెక్కించడం జరుగుతుందని, అనంతరం 30 నిమిషాల తరువాత ఈవిఎం కౌంటింగ్ మొదలవుతుందన్నారు. అభ్యర్థులకు, ఏజెంట్లకు జెఎన్‌టియులో మూడు బ్లాక్స్ వద్ద కౌంటర్లు ఏర్పాటు చేసి ఫ్యాక్ట్ ఫుడ్ అందించడం జరుగుతుందన్నారు. అందులో బ్రేక్‌ఫాస్ట్, స్నాక్స్, లంచ్ వుంటుందని పేమెంట్ బేసెస్‌లో ఫుడ్ అందుబాటులో వుంచడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు శనివారం సాయంత్రం 5 గంటలలోపు ఏజెంట్ల నియమానికి పేర్లు నమోదు చేసుకోవాలని, 5 గంటల తరువాత ఎవరు పేర్లు ఇచ్చినా ఐడి కార్డు ఇవ్వడానికి వీలు వుండదన్నారు. 4వతేదీ ఏజెంట్లంతా ఉదయం 7 గంటలలోపు కౌంటింగ్ హాల్ లోపల వుండాలన్నారు. అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమావేశాలు పెట్టి ఎన్నికలకు సంబంధించి అన్ని వివరాలు అందిస్తున్నామని క్రమశిక్షణతో ఉండే వారిని ఏజెంట్లుగా ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ గది ఎన్నికల కమీషన్ పరిధిలో వుంటుందని, అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ప్రవర్తించాలని ఏవైనా ఇబ్బందులు కలిగిస్తే వాయిస్ రైజ్ చేసినా బయటకు తీసుకెళ్లడం జరుగుతుందని ఎలాంటి సమస్య లేవనెత్తరాదన్నారు. కౌంటింగ్ సిబ్బందికి అన్ని శిక్షణలు ఇచ్చామని, అన్ని రకాల సందేహాలను నివృత్తి చేశామన్నారు. కౌంటింగ్ గదిలో సీటింగ్ ఏర్పాట్లను చేపట్టామని, ఎండ తీవ్రత వల్ల టవర్ ఏసిలు ఏర్పాటు చేశామని కారిడార్లలో తాగునీరు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు గెలిచిన తరువాత అందుబాటులో వుండాలని, వారికి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియను పకడ్బంధీగా నిర్వహిస్తామని ఇందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్‌ఒ రమేష్‌రెడ్డి, నోడల్ అధికారి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ ఎంపి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి బి.నారాయణప్ప, కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఏజెంట్ ఎంఎండి ఇమామ్‌వలీ, వైసిపి ఎన్నికల ఏజెంట్ ఎం.రమణ, జైభీమ్రావు భారత్ పార్టీ అభ్యర్థి చిన్నరామప్పనాయక్, స్వతంత్ర అభ్యర్థులు కేతిరెడ్డి రఘునాథరెడ్డి, వడ్ల కేశవయ్య, స్టాండింగ్ కమిటీ మెంబర్లు బిజెపి ప్రతినిధి ఈశ్వరప్రసాద్, టిడిపి ప్రతినిధి చెరుకుతోట పవన్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత

- స్ట్రాంగ్ రూమును పరిశీలించిన డిఐజి, ఎస్‌పి

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఐజి

హిందూపురం టౌన్, జూన్ 1 ప్రభాతవార్త

ఈ నెల 4వతేదీన జరిగే ఎన్నికల కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అనంతపురం రేంజ్ డిఐజి షేముషి అన్నారు. శనివారం హిందూ పురం సమీపంలోని బిట్ కళాశాల స్ట్రాంగ్ రూమును జిల్లా ఎస్‌పి మాధవరెడ్డితో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ రోజు భద్రతాపరంగా ఎటు వంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రతిక్షణం పోలీసులు అప్రమత్తంగా వుండాలని కౌంటింగ్ జరిగే ప్రాంతాల్లో లోపల వెలు పల ఏర్పాట్లు వాహన పార్కింగ్ బందోబస్తు చర్యలను డిఐజి సమీక్షించారు. ఉద్దేశించిన ఎంట్రీ ఎగ్జిట్ కాకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ వేరు దారుల్లో ఎవరు లోపలికి రాకుండా నిరంతరం పహారాలతో పాటు పెన్సింగ్ ఏర్పాటు చేసుకో వాలని నిర్దేశించిన స్థలాల్లోనే వాహనం పార్కింగ్ చేసుకోవాలని, భద్రతా పరంగా కౌంటింగ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో వున్నందున ఎక్కడ గుంపులుగా వుండకూడదన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు వచ్చే ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని గుర్తింపు కార్డులు పరిశీలించిన తరువాతే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. ఎన్నికల కౌంటి ంగ్‌కు వచ్చే వారు సెల్‌ఫోన్లు తీసుకరా కుండా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశిం చారు. పోలీ సులు నిరంతరం అప్రమ త్తంగా వుండాలని తెలి పారు. డిఐజి వెంట అదనపు ఎస్‌పి విష్ణు, డిఎస్‌పిలు, సిబ్బంది వున్నారు.

కౌంటింగ్ ముగిసే వరకు

ఇదే అంకిత భావం, చిత్తశుద్ధితో పని చేయండి

- అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ సిమోపి, జిల్లాఎస్పీ గౌతమిశాలి

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి

కౌంటింగ్ ముగిసే వరకు ఇదే అంకితభావం, చిత్తశుద్ధితో పని చేయాలని అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ షిమోపి, జిల్లా ఎస్పీ గౌతమిశాలిలు పేర్కొ న్నారు. శనివారం వారు మాట్లాడుతూ.. కౌంటింగ్ రోజున జిల్లాను ప్రశాంత ంగా ఉంచడమే లక్ష్యంగా, సమిష్టిఆ శ్రమిద్దామన్నారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా ధీటుగా ఎర్కొనేలా పోలీసు సిబ్బందిని సంసిద్ధంగా ఉండాలని డిఐజి, జిల్లా ఎస్పీలు తెలిపారు. కౌంటింగ్ ముగిసే వరకు ఎవరికీ అప్పగిం చిన విధులు వారు సక్రమంగా సమర్థవంతంగా నిర్వహించాలి, జెఎన్‌టియు, పరిసరాలను డిఐజి, ఎస్పీలు పరిశీలించారు.

ఎస్పిని కలిసిన బహుజన చైతన్య వేదిక బృందం

ఎస్పికి వినతి పత్రం ఇస్తున్న చైతన్య వేదిక సభ్యులు

పుట్టపర్తి రూరల్ జూన్ 01 ప్రభాతవార్త

రెండురోజుల క్రితం హిందూపురం పట్టణానికి చెందిన ఎస్ఎస్‌యుఐ జాతీయ ప్రధానకార్యదర్శి న్యాయవాది సంపత్‌రాజ్ ను అత్యంత కిరాతకంగా నరికి చంపిన వ్యక్తులను త్వరగా పట్టుకొని పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి మాధవరెడ్డి కి వనతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నందు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపలక అధ్యక్షుడు శివరామిరామకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీరంగెపల్లి నాగరాజు కలిసి పలు విషయాలను ఎస్పికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఈ కేసు పైన ప్రత్యేక నిఘా ఉంచామని ఈ కేసు విచారణ నిమిత్తం ప్రత్యేక టీం నియమించామని అతి త్వరలఓలోనే నిందుతులను పట్టుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. భాధితులకు న్యాయం చేస్తూ భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.

అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

- రామనామస్మరణలతో కోలాహలంగా రథంలాగిన భక్తులు

రథాన్ని లాగుతున్న మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జూన్ 1 ప్రభాతవార్త

వైశాఖ బహుళ దశమి శ్రీరామ జయంతిని పురస్కరించుకుని అంజి పుత్రునికి ఆలయాల్లో కిక్కిరిసి భక్త జన సందోహం నడుమ జయంతి వేడుకలు నయనానంద కరంగా జరిగాయి. జయంతి సందర్భంగా పట్టణంలోని మిట్టబండ ఆంజినేయస్వామి, శిర్డిసాయి మందిరంలోని శ్రీ అభయ ఆంజినేయస్వామి, నీలకంఠాపురం గ్రామంలో వెలిసిన పంచముఖ ఆంజినేయస్వామి, జిల్లేడు గుంట, చంద్రకచర్ల, రేకులకుంట, తదితర గ్రామాల్లో వెలిసిన అంజన్న ఆలయాల్లో అంజనిపుత్రుని మూల విరాట్‌కు గుమగుమలాడే పూలంకరణలతో చూడముచ్చటగా విశేషంగా అలంకరించారు. ఉదయం నుంచి ప్రత్యేకంగా పంచామృతాభిషేకం, ఆకు పూజ, అలంకార, అస్టోత్తర పూజలు మహామంగళ హారతి, తదితర విశేష పూజలతో అలరించాయి. జయంతి సందర్భంగా చంద్రకచర్లలో రథంపై ఉత్సవ అంజని పుత్రున్ని అధిష్టించి అనంతరం భక్తుల కోలాహల నడుమ రథోత్సవంను భక్తుల రామ నామస్మరణలతో లాగిన దృశ్యం కన్నుల పండువగా జరిగింది. జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మిట్టబండ ఆంజినేయస్వామి, చంద్రకచర్ల ఆలయంలో జరిగిన జయంతి వేడుకల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేయించి, పల్లకిలో అంజన్నను మోస్తు, రథోత్సవంను తమ స్వహస్తాలతో లాక్కొని వెళ్తూ భక్తులను ఉత్తేజపరుస్తూ భక్తులతోపాటు భక్తి పారవశంతో మునిగిపోయారు. అనంతరం పట్టణంలోని శిర్డి సాయి ఆలయంలో సాయంకాలం శ్రీరంగ శ్రీనివాస గురువు ఆధ్వర్యంలో శ్రీ షిర్డి సాయి మడకశిర భజన బృందం సంయుక్తంగా 11 మార్లు శ్రీహనుమాన్ చాలీసా పారాయణం జరిపిన వైనం ఎంతగానో ఆకట్టుకుంది.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

హిందూపురం టౌన్, జూన్ 1 ప్రభాతవార్త

ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

పట్టణంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని ఆంజనేయ స్వామి ఆలయాలతో పాటు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో అదేవిధంగా పట్టణం లోని దశరథ రామయ్యకాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. హిందూ సురక్ష సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీసూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అదేవిధంగా ఆయా ఆలయాల్లో నిర్వహించారు.

మిడ్‌డే మీల్స్ ఏజెన్సీలకు శిక్షణ

మాట్లాడుతున్న ఎంఇఒ నాగరాజు, హాజరైన మిడ్‌డే మీల్స్ నిర్వాహకులు

లేపాక్షి, జూన్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి ఎంఇఒ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న మిడ్‌డేమీల్స్ ఏజెన్సీ, హెల్పర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. సమయం ప్రకారం భోజనాన్ని పిల్లలకు వడ్డించాలని సూచించారు. మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించాలని తెలిపారు. అనంతరం మిడ్‌డే మీల్స్ ఏజెన్సీ వారికి మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వండిన ఏజెన్సీ వారికి ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 కుళ్లాయప్ప, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఎమ్మార్సికి చేరిన ఉచిత పుస్తకాలు

పుస్తకాలు వచ్చినట్లు చూపుతున్న ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు

అగళి, జూన్ 1 ప్రభాతవార్త

విద్యా కానుకలో భాగంగా 2024-25 సంవత్సరానికి అగళి మండలంలోని హై స్కూళ్లకు నోట్ పుస్తకాలు విజయవాడ నుంచి నేరుగా ఎంఈఓ ఆఫీసుకు చేరినట్లు ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. వైట్ లాంగ్ నోట్ బుక్స్ 7,486, వైట్ లాంగ్ రూల్డ్ నోట్ బుక్స్ 8,225, హిందీ నోట్‌బుక్స్ 1796, గ్రాఫ్ నోట్ బుక్స్ 1057 ఈ పుస్తకాలు ఇప్పటికే ఎమ్మార్సికి చేరినట్లు తెలిపారు. 6, 7వ తరగతి విద్యార్థులకు, 8, 9, 10 విద్యార్థులతోపాటు ఇంటర్మీడియెట్ 14 నోట్ పుస్తకాల ప్రకారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ ఆయా విద్యార్థులకు కచ్చితంగా పంపిణీ చేయాలని ఎంఈఓ తెలిపారు. విద్యార్థులకు పంపిణీ చేసే తేదీలను సత్వరమే తెలియజేస్తామన్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

ఎస్ఐ జనార్ధన్‌నాయుడు

అమరాపురం, జూన్ 1 ప్రభాతవార్త

ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎస్ఐ జనార్ధన్‌నాయుడు హెచ్చరించారు. మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో వున్నందున జనాలు గుంపులు గుంపులుగా వుండరాదన్నారు. అదేవిధంగా 30 పోలీసు యాక్ట్ అమలులో వున్నందున పోలీసుల అనుమతి లేకుండా బాణసంచా కాల్చడం, బాణసంచా అమ్మకం చేస్తే పోలీసుయాక్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు. ముఖ్యంగా విజయం సాధించిన పార్టీలు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం కానీ, విజయోత్సవ సభలు జరుపుకోవడం గానీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ సందర్భంగా మండలంలో ఎలాంటి గొడవలు, అల్లర్లు చేసుకోకుండా ప్రశాంతంగా వుండాలని ఆయన కోరారు.

జాబిలిని పరించిన విద్యా ప్రధాత సేవా పురస్కారం

పురస్కారం అందుకుంటున్న జాబిలిచాంద్ బాషా

పెనుకొండ, జూన్ 1 ప్రభాతవార్త

విద్యాప్రదాత సేవా పురస్కారం జాబిలి చాంద్‌బాషాని వరించింది. అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ విద్యా చైతన్య సదస్సు 2024 హిందూపురం పట్టణంలోని జామియా ఈద్గా ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫరూక్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సదస్సులో జాబిలి చాంద్‌బాషాకు విద్యా ప్రదాత పురస్కారం అందజేశారు. జాబిలి చాంద్ బాషా కోగిర ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. 22 ఏళ్లుగా ఒక ఉపాధ్యాయుడిగా, కవిగా, రచయితగా, సామాజ సేవకుడిగా విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించి మెరుగైన భావిభారత పౌరులుగా తీర్చి దిద్దుతున్నారు. విద్యార్థులను కేవలం చదువులోనే కాక సామాజికంగా మానసికంగా వికశింపజేసేందుకు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. తను పనిచేసిన ప్రతి పాఠశాలలో సరస్వతిదేవి, మహాత్మాగాంధీ విగ్రహాలను దాతల సహకారంతో ఏర్పాటు చేయించారు. విద్యార్థుతతో పుస్తకాలు చదివే ఆసక్తి పెంపొందించడం కోసం విరివిగా పుస్తకాలు పంపిణీ చేయించారు. తన బోధనలతో పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేశారు. ఈ సదస్సులో ఉమ్మడి అనంతపురం సత్యసాయి జిల్లాల నుంచి 100 మంది 10వ తరగతి, ఇంటర్ టాపర్ విద్యార్థులకు ఉత్తమ విద్యా ప్రతిభ పురస్కారాలు అందించారు.

నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నేతపై

వైసీపీ ముష్కరుల దాడి పిరికి పంద చర్య

- శ్రీ సత్యసాయి జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షుడు రామాంజినేయులు

మడకశిర టౌన్, జూన్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, టిడిపి నేత బ్రాహ్మరపు సూర్యనారాయణపై వైసీపీ కార్యకర్తలు అర్ధరాత్రి దారికాచి దాడి చేయడం పిరికి పంద చర్య అని సత్యసాయి జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు రామాంజినేయులు మండిపడ్డారు. ఈ దాడిలో అతడి పక్కటెముకలు విరిగాయి. కృష్ణ జల్లా పెనమలూరు లో గురువారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. ఈ విషయమై సత్యసాయి జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు మాట్లాడుత.. సూర్యనారాయణపై దాడి చేసిన రౌడీ మూఖలను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు. అలా చేయని యెడల నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు చేపడుతామని తెలిపారు. సూర్యనారాయణపై దాడ ఇచేసిన వారిని ఎటువంటి వారైనా సరే అతనికి శిక్ష పడేలా చూడాలని జిల్లా నాయీ బ్రాహ్మణ అధ్యక్షులు రామాంజినేయులు పోలీసు శాఖను కోరారు.

కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి ఇన్‌చార్జ్

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అమరాపురం, జూన్ 1 ప్రభాతవార్త

అమరాపురం మండలంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాన్ని మడకశిర నియోజకవర్గం తేదేపా ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి శనివారం పరామర్శించారు. బసనపల్లి బూత్ ఇన్‌చార్జ్ రాజశేఖర్ తండ్రి ఈరన్న అనారోగ్యంతో మృతి చెందడంతో అతని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా నాగోనహళ్లి గ్రామంలో తేదేపా కార్యకర్త టైలర్ గంగాధరప్ప అనారోగ్యంతో మృతి చెందారు. విషయంన తెలుసుకున్న మాజీ ఎంఎల్‌సి ఆయన భౌతికకాయానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా వుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహామూర్తి, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి జయరామ్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, నాగోనపల్లి మంజునాథ్, మద్దనకుంట యంజారప్ప, పార్లమెంట్ తెలుగు ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, నవీన్‌కుమార్, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, గురుసిద్ధప్ప, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు జయకుమార్, ఆయా పంచాయతీల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ జపానంద స్వామిజీని సన్మానించిన రైతులు

పావగడ, జూన్ 1 ప్రభాతవార్త



జపానంద స్వామిజీని సన్మానించిన రైతు నాయకులు

కరువుతో మేతలు లేక పశువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రతి సంవత్సరం కరువు సమయంలో శ్రీ జపానంద స్వామిజీ పావగడలో ఉచిత గడ్డికేంద్రాన్ని ఏర్పాటు చేసి గడ్డిని రైతులకు పంపిణీ చేస్తూ పశువులను ఆదుకున్న మహానుభ్భావుడని గుర్తించి పట్టణంలోని శాంతి మెడికల్ దేవరాజ్ నేతృత్వంలో రైతులు శనివారం స్వామిజీని సన్మానించి గౌరవించారు. ఈ సందర్భంగా శాంతి మెడికల్ దేవరాజు మాట్లాడుతూ.. వర్షాలు లేక కరువుతో అత్యంత వెనుకబడిన పావగడ తాలూకాలో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించి వాటితోపాటు మూగజీవాలకు కూడా ఉచితంగా గడ్డి కేంద్రాన్ని ఏర్పాటు చేసి గడ్డిని పంపిణీ చేసి ఆదుకుంటున్నారని తాలూకాలో స్వామిజీ సేవలను ప్రశంసించారు. ఈ సంవత్సరం మూడు నెలలపాటు 480 టన్నుల గడ్డిని ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాది భగవంతప్ప మాట్లాడుతూ.. జపానంద స్వామీజీ వంటి గొప్ప వ్యక్తి పావగడ తాలూకాకు అందిస్తున్న సేవలు తాలూకా ప్రజలు చేసుకున్న పుణ్యమన్నారు. కెంచగానహళ్లి గోవిందప్ప మాట్లాడుతూ.. 1985వ సంవత్సరం నుంచి స్వామిజీ ఇప్పటి వరకు పావగడ తాలూకాకు ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఎం బ్యాంకు మేనేజర్ వెంకటేష్, సుదేష్, బాబు, గంగాధర్‌నాయుడు, కమల్‌బాబు, జయసింహారెడ్డి, శ్రీరామకృష్ణ సేవా శోభా, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ కీర్తి అభిషేక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

అగళి, జూన్ 1 ప్రభాతవార్త

అగళి మండలంలో హనుమాన్‌జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అది శనివారం కావడం హనుమంతునికి ఇష్టమైన రోజున హనుమాన్‌జయంతి రావడంతో అగళి, రావుడి, బొమ్మాసనపల్లి తదితర గ్రామాల్లో వెలిసిన ఆంజినేయస్వామి మూల విరాట్‌లను వివిధ రూపాల్లో వివిధ పూలతో చూడ ముచ్చటగా అలంకరించారు. అభిషేకాల అనంతరం మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

- డిఎస్పీ శ్రీనివాసులు

మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీనివాసులు

చెన్నేకొత్తపల్లి, జూన్ 1 ప్రభాతవార్త

ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అలాగే ధర్మవరం డిఎస్‌పి శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు జూన్ 4వ తేది జరగనున్న సాధారణ ఎన్నికల కౌంటిర్ సందర్భంగా చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణంలో రామగిరి సిఐ శివాంజినేయులు ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శనివారం మండలంలోని వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ధర్మవరం డిఎస్‌పి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కాబట్టి ప్రజలు ఎవరూ గుంపులుగా ఉండి ప్రజాశాంతికి భంగం కలిగించరాదన్నారు. అంతేకాకుండా చెన్నేకొత్తపల్లి మండలం లో 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉంటుంది కాబట్టి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడానికి అనుమతి లేదని కనుక గెలిచిన పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు, నిర్వహించకూడదని, అలాగే బాణసంచా పేల్చుటకు అనుమతి లేనందున ఎవరు కూడా బాణసంచా పేల్చరాదన్నారు. అంతేకాకుండా టపాసులు అక్రమంగా నిల్వ ఉంచి రహస్యంగా విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. జూన్ 3, 4 అలాగే 5వ తేదీల్లో ప్రభుత్వం మద్యం విక్రయాలు నిలిపివేయడం వలన గ్రామాల్లో కానీ, హోటళ్లు, డాబాలు, రెస్టారెంట్లలో కానీ అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి అక్రమంగా మద్యం అమ్మిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో రామగిరి సిఐ శివాంజనేయులు, చెన్నేకొత్తపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు.

ఉచిత కంటి వైద్య శిభిరం కరపత్రాలు విడుదల

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, జూన్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఈ నెల తొమ్మిదవ తేది ఆదివారం ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిభిరం నిర్వహణ యొక్క కరపత్రాలను రోటరీ క్లబ్ కమిటీ వారు విడుదల చేశారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ పి.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు, ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడమే మా రోటరీ క్లబ్ లక్ష్యము అని తెలిపారు. ఈ శిభిరానికి దాతలుగా కీ.శే.మామిళ్ల వెంకటరమణమ్మ జ్ఞాపకార్థం, మామిళ్ల రంగనాయకులు వారి కుటుంబ సభ్యులు శ్రీ చౌడేశ్వరిదేవి సిల్స్ ధర్మవరం వారు వ్యవహరించడం వల్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిభిరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంటి వైద్య చికిత్సలు తదుపరి ఆపరేషన్‌కు ఎంపికైన వారిని స్వయంగా రోటరీ క్లబ్ వారే బెంగళూరుకు తీసుకొని వెళ్లి అక్కడ కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలిపారు. ఈ శిభిరానికి వచ్చేవారు ఫోన్ నెంబర్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు లేదా గుర్తింపు ఓటర్ కార్డులలో ఏదేని రెండు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలిగాళ్ల వెంకటేషులు నత్రశాల ప్రసన్నకుమార్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ తర్న శేఖర్‌రెడ్డి, మనోహర్‌గుప్తా, కొండయ్య, రామకృష్ణ, కృష్ణమూర్తి, పెరుమాళ్ల దాస్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటంపల్లిలో కార్డెన్ సెర్చ్‌లు

కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

గ్రామస్తులతో అవాగాహన కల్పిస్తున్న పోలీసులు

చెన్నేకొత్తపల్లి, జూన్ 1 ప్రభాతవార్త

ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు, చెన్నేకొత్తపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, తన సిబ్బంది, అలాగే ఎఎస్‌పి వారితో కలిసి వెంకటాంపల్లి గ్రామంలో శనివారం కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కల ట్రబుల్ మాంగర్స్ ఇళ్లు, పాత లిక్కర్ కేసులలో ఉన్న వారి ఇళ్లు సోదాలు నిర్వహించారు. వారికి గట్టిగా తగిన గుణపాఠం చెప్పారు. అలాగే గ్రామంలో వాహనాల యొక్క రికార్డుల కూడా తనిఖీ చేసి 05 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. అలాగే గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలతో ముచ్చటించి రాబోయే రోజుల్లో శాంతి భద్రతలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ఎవరైనానిబంధనలు, ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఎస్సై వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

రాయదుర్గం రూరల్, జూన్ 01 ప్రభాతవార్త

◄ ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారు

మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గంగాబిషేకం, తైలాబిషేకం, పుష్పాబిషేకం, పంచామృతాబిషేకం, మహామంగళహారుతులు గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ ఆధ్వర్యంలో అర్చకులు సుబ్రమణ్యం స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టు ప్రక్కల గ్రామాలు, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తాదులు తరలివచ్చారు.

ఎన్నికల నియమావలి అతిక్రమిస్తే కఠిన చర్యలు

- సిఐ కృష్ణమరాజు నాయక్

తాడిమర్రి, జూన్ 1 ప్రభాతవార్త

ప్రచారం నిర్వహిస్తున్న సిఐ, ఎస్ఐ, పోలీసులు

ఈ నెల 4వ తేదిన అసెంబ్లీ, పార్ల మెంట్ ఫలితాలను రానున్నందున ప్రజ లెవరూ ఎన్నికల పరి వర్తన నియమావలిని అతి క్రమించ రాదని సిఐ కృష్ణమ రాజు నాయక్, ఎస్ఐ నాగ స్వామిలు తెలి పారు. శనివారం సాయంత్రం ఆటోల ద్వారా మైకులు ఏర్పాటు చేసి ఎన్నికల పరివర్తన నియమావలిని తెలియజేశారు. పోలీస్‌స్టేషన్ నుంచి తాడిమర్రి మెయిన్‌బజారు మీదుగా ఉన్నత పాఠశాల వరకు పోలీసులతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి ఎన్నికల నియమాలను వివరించారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత ఎవరేగాని గుంపులుగా చేరడం, ఫలితాలపై బెట్టింగులు పెట్టడం, ఒకరిని కించ పరిచే విధంగా వ్యవహరించడం వంటివి చేయరాదన్నారు. అలాగే ప్రచార వాహనం ద్వారా బలిజ వీధి, ముస్లిం వీధి, చిన్న వెంకటయ్య వీధి, దళిత వాడ, కురువ వీధి తదితర వీధుల్లో ప్రచారం చేశారు. పరివర్తననియమావళిని అతిక్రమిస్తే జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని ఎస్ఐ నాగస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి

ఆకుపూజ అలంకరణలో ఆంజినేయస్వామి మూల విరాట్

తాడిమర్రి, జూన్ 1 ప్రభాతవార్త

మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ఆంజినేయస్వామి దేవాలయాల్లో స్వామివారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి ఆకుపూజ నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. వందలాది మంది భక్తాదులు పాల్గొని స్వామివారికి ఫల పుష్పాలు, టెంకాయలు, కానుకలను సమర్పించి పూజలు నిర్వహించారు. నిడిగల్లు, పట్రపల్లి, మద్దెల చెరువు, తాడిమర్రి, రామాపురం, పుల్లప్పల్లి తదితర గ్రామల్లో ఆంజినేయస్వామి విగ్రహాలకు ఆకుపూజలు నిర్వహించారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ధర్మవరం రూరల్, జూన్ 1 ప్రభాతవార్త

పూజలు అందు కుంటున్న మూల విరాట్

పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో ఆంజినేయసా స్వామి దేవాలయాలలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తాదులు నడుమ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాస్వామివారికి తొలుత జలాభిషేకం, పంచామృతాభిషేకం, వివిధ ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారికి వివిధ రకాల పూజలతోపాటు తులసి మాల, వడమాల, వివిధ పండ్లతో మాల వేసి అలంకరణ చేశారు. దీంతో భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం భక్తాదుల పేరిటన ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఇరువురి దేవాలయాల వారు నిర్వహించారు. ఉదయం న ఉంచి సాయంత్రం వరకు పట్టణంలోని ఆంజినేయస్వామి దేవాలయాలు భక్తాదులతో కిటకిటలాడాయి.

ఆంజినేయుని సన్నిధిలో మాజీ మంత్రి పరిటాల సునీత

- రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని ఆకాంక్షించిన సునీత

రామగిరి, జూన్ 1 ప్రభాతవార్త

హనుమాజ్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా రామగిరి మండలం నసనకోట సమీపంలోని పురాతన తిరుమల దేవర దేవస్థానం దగ్గర కొల్లువైపున్న ఆంజినేయస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత రాప్తాడు మండలం హంపాపురం సమీపంలో వెలసిన మౌనగిరి క్షేత్రంలోని శ్రీ ఆంజినేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత అనంతపురంనగరంలోని కోర్టురోడ్డులో ఉన్న ఆంజినేయస్వామి వారిని కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి దర్శించుకున్నారు. ఆలయాల్లో నిర్వహకులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. నియోజకవర్గంలో ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలని, అలాగే పాడి పంటలతో అంతా సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- లత్తవరం గ్రామంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్, గ్రామసభ

గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాఘవేంద్రప్ప

ఉరవకొండ జూన్ 1 ప్రభాతవార్త

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర

03ATP01_03ATP01.qxd 01-06-2024 PM 11:08 Page 1

ఆంజనేయస్వామికి 501 టెంకాయలు కొట్టిన జెడ్పిటిసి అనితమ్మ విశ్వనాథ్‌రెడ్డి

స్వామివారికి 501 కొబ్బరికాయలతో అభిషేకాలు నిర్వహిస్తున్న జెడ్పిటిసి అనితా విశ్వనాథ్‌రెడ్డి

జెడ్పిటిసి అనితా విశ్వనాథ్‌రెడ్డిని దుశ్శాలువతో సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి

నల్లచెరువు, జూన్ 1, ప్రభాతవార్త:
మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన పాలపాటిదిన్నె ఆంజ నేయస్వామికి శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా జెడ్పిటిసి అనిత విశ్వనాథ్‌రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని, అదేవిధంగా బోయ శాంతమ్మ ఎంపి అభ్య ర్థిగా, బిఎస్ మక్బుల్ అహ్మద్ కదిరి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలవాలని హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి 501 టెంకాయల కొట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించా మ న్నారు. మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతిని ధు లు, వైసిపి కుటుంబ సభ్యులు అందరూ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వా మి వారిని దర్శిం చుకున్నారు. కదిరి సీనియర్ నాయకులు మైముద్దీన్, పా లయే కరి డైరెక్టర్ దశరథ రామయ్య నాయుడు, అగ్రికల్చర్ అడ్వైజర్ ముస్తఫా, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, రామాంజి, సర్పంచ్ యూసుఫ్, శ్రీనివాసులు, శ్రీదర్‌రెడ్డి, బాబాఖాన్, మైనార్టీ నాయకులు నజీర్, సూర్య నారాయణ రెడ్డి, బోలే సుధాకర్, అక్బర్, రఫీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు

స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు ఆంజనేయదాస్, రెడ్డప్పదాస్

భక్తులతో కిటకిటలాడిన ఆలయం

నల్లచెరువు, జూన్ 1, ప్రభాతవార్త:
మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవ స్థానం నందు ఆలయ ఈఓ రామాం జినేయులు, ఆలయ కమిటీ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకు లు ఆంజనేయులుదాస్, రెడ్డెప్ప దాస్‌లు స్మామివారికి ప్రత్యేక పూజల అనం తరం అభిషేకాలు, తమల పాకులతో ఆకుపూజలు, ప్రత్యేక పుష్పాలతో స్వా మివారిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవి ధంగా స్వామివారి మూల విరాట్ విగ్రహాన్ని ప్రాకారోత్సవం నిర్వహించి భజనలతో, హనుమాన్ భక్తిగీతాలతో ప్రాకారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని దర్శ నానికి వచ్చిన భక్తులు కన్నులవిందుగా ప్రాకారోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు.

వైసిపి నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలి - మండల వైసిపి సీనియర్ నాయకులు కల్లిపల్లి శ్రీనివాసులు

ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు

నల్లచెరువు, జూన్ 1, ప్రభాతవార్త:
మండలంలోని వైసిపి సీని యర్ నాయకులు శనివారం తన నివాసంలో వైసిపి నాయ కులు, కార్యకర్తలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సంద ర్భంగా వైసిపి నాయకులు దశం ́థ రామయ్య నాయుడు మా ట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు విడుదల అవుతున్న నేపథ్యంలో ఏ ఒక్కరూ గానీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు, గొడవలు, ఊరేగింపులు నిర్వహి ంచకు ండా శాంతియుతంగా సమన్వయం పాటించి పోలీసు వారికి సహకరిం చాల ని వైసిపి కుటుంబ సభ్యులకు, నాయకులు, కార్యకర్తలకు తెలి యజే శారు. ఈ సమావేశంలో శ్రీధర్‌రెడ్డి,ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, నవాజ్ ఖాన్, నజీర్, రామాంజిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయండి

విత్తన నాణ్యతను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ ఏడిఏ సత్యనారాయణ, ఏపిసీడ్స్ మేనేజర్ వెంకట సుబ్బయ్య, ఏడిఏ సనావుల్లా

కదిరి, జూన్ 1 ప్రభాతవార్త
ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం రైతులకు సబ్సిడిపై పంపిణీ చేస్తున్న వేరుశ నగ విత్తన కాయలు నాణ్యమైనవి పంపిణీ చేయాలని, కదిరి ఏడిఏ సత్య నారాయణ పేర్కొన్నారు. శనివారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మర వాండ్లపల్లిలోని ప్రాసెసింగ్ యూనిట్లను ఏపి సీడ్స్ మేనేజర్ వెంకట సుబ్బయ్య, ఏడిఏ సనావుల్లాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ సత్యనారాయణ మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు విత్తన కాయలను అందిస్తామన్నారు.

కదిరి డివిజన్ పరిధిలోని 10 మండలాలకు 40590 క్వింటాళ్లకుగాను 16వేలక్వింటాళ్లు పంపిణీ చేశామాన్నరు. జూన్ 1 వరకు 33,474 మంది రైతులు 29,199 క్వింటాళ్ల విత్తనానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఏడిఏ తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందజేస్తామని రైతులందరూ సంయమనం పాటించాలన్నారు. వీరితోపాటు ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహకులు ప్రతాప్‌రెడ్డి, గంగిరెడ్డిలు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

చెక్కును అందజేస్తున్న అసిస్టెంట్ మేనేజర్

కదిరి, జూన్ 1 ప్రభాతవార్త
పదవీ విరమణ అనంతరం మృతి చెందిన ఉద్యోగుల దహన క్రియలకు సంబందించిన చెక్కును శనివారం అసిస్టెంట్ మేనేజర్ మోక హరిమోహన్ కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఆర్టిసి ఉద్యోగులైన డ్రైవర్ నగేష్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ లక్ష్మిపతి, ఏడిసి విలాయతలి, డ్రైవర్ పిఎం బాషాల కుటుంబాలకు ఆర్టిసి సంస్థ దహన క్రియల ఖర్చులను ఒక్కొ కుటుంబానికి రూ.15వేల చొప్పున మంజూరు చేసింది. మంజూరు చేసిన చెక్కులను కుటుంబ సభ్యులకు అసిస్టెంట్ మేనేజర్, మోక హరిమోహన్ అందజేశ్శారు. మరణాంతరం వర్తించే ఈపిఎఫ్ పింఛన్, సిసిఎస్‌లో దహన క్రియల ఖర్చులకు కూడా సిఫార్సు చేశామని ఆయన తెలిపారు. సర్వీసులో ఉండగా, పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు తమ సతీమణులను (నామినీలు) ఖాతాలకు ఓపెన్ ఖాతాలను చేసి ఉంచుకోవాలని తెలిపారు. కుటుంబ సభ్యు ల పేర్లను కూడా ఆధార్‌కార్డులో సరి చేసుకోవాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఎప్పటికీ ఆర్టిసి సంస్థ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమ ంలో అకౌంట్ సూపర్‌వైజర్ బాలునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి నాగేంద్ర రాజీనామా వద్దంటూ బళ్లారిలో కాంగ్రెస్ కార్యకర్తల మౌన ప్రతిఘటన

ఎమ్మెల్యే భరత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తల ర్యాలీ ప్రదర్శన దృశ్యం

డి.సి. కార్యాలయంలో వినతి పత్రాన్ని అధికారికి అందజేస్తున్న ఎమ్మెల్యే భరత్‌రెడ్డి

బళ్లారి, జూన్01, ప్రభాతవార్త; మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థలో జరిగిన నిధుల మళ్లింపు కేసులో మంత్రి నాగేంద్ర పాత్ర లేకపోయినా ప్రతిపక్ష నాయకులు మంత్రి నాగేంద్రను రాజీనామా చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్న చర్యను వ్యతిరేకిస్తూ మంత్రి నాగేంద్ర పరంగా నగరంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన మౌన ప్రతిఘటన ర్యాలీలో వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు పార్టీ ఆయా విభాగాలకు చెందిన నాయకులు, పదాధి కారులు ర్యాలీలో పాల్గొన్నారు. శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రదర్శనలో పాల్గొన్న ప్రదర్శనకారులు పాదయాత్రతో జిల్లాధికారి కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే భరత్‌రెడ్డి సైతం కార్యకర్తలతో పాటు అడుగులు వేస్తూ డి.సి. కార్యాలయం వద్దకు రావడం కనిపించింది. ఉత్తమ జనప్రియ నాయకుడిగా, రాష్ట్ర మంత్రిగా ఉన్న నాగేంద్రపై మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థలో జరిగిన రూ.87 కోట్ల నిధుల మళ్లింపు కేసులో మంత్రి నాగేంద్ర పేరును ఉటంకిస్తూ బీజేపీ పార్టీతో సహా జేడీఎస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో ప్రతిఘటనలు చేపడుతుండడం ఖండనీయమని చెప్పారు. సీఎం సిద్ధరామయ్యకు విజ్ఞప్తి చేస్తూ మంత్రి నాగేంద్రకు మంత్రి పదవిలో కొనసా గేలా సూచన చేయాలని కోరినట్లు చెప్పారు. వినతి పత్రాన్ని డి.సి. కార్యాల యం అధికారికి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అందజ ేశారు. ఈ సందర్భంలో లిడ్కర్ సంస్థ అధ్యక్షుడు ముండ్రగి నాగరాజ్, బుడా అధ్యక్షుడు జె.ఎస్.ఆంజనేయులు ర్యాలీలో పాల్గొనగా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు హుమయూన్‌ఖాన్, మేయర్ శ్వేత, ఉప మేయర్ జానకమ్మ, కార్పొరేటర్లు రాజశేఖర్, రామాంజనేయులు, కుబేర, ప్రభంజన్‌కుమార్, శ్రీనివాస్‌మించు, శివరాజ్, పేరం విక్కీ, నూర్‌మహ్మద్, కాంగ్రెస్ నాయకులు పి.జగన్, కాంద్ర సతీష్, అతుండి వన్నూరప్ప, బి.ఆర్.ఎల్.శీన, సంగనకల్ విజయ్‌కుమార్, చానాళ్ శేఖర్, సరగు నాగరాజ్, సోము, వి.కె.బసప్ప, బోయపాటి విష్ణు, మంజుల, బి.పద్మ, జలాల్‌కుమార్ తదితర వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజం నిర్మాణానికి పౌరులు సహకరించాలి
- ప్రపంచ పొగాకురహిత దినోత్సవం జాగృతి ర్యాలీలో డా.చిత్రా వర్ణేకర్

ప్రపంచ పొగాకురహిత దినోత్సవం సందర్భంగా ఆశా కార్యకర్తల జాగృతి ర్యాలీ ప్రారంభిస్తున్న డీహెచ్ఓ డాక్టర్ రమేష్‌బాబు

బళ్లారి, జూన్01, ప్రభాతవార్త; ధూమపానం, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తుల కారణంగా అనారోగ్యంబారిన పడకూడదని వాటికి దూరంగా ఉం డా ్కలని పొగాకు రహిత సమాజం నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరిం చాల ని రూపనగుడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ చిత్ర వర్ణేకర్ తెలిపారు. జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూపనగుడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకురహిత దినోత్సవం సందర్భంగా జాగృతి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఆయుష్ వైద్యా ధికారి డాక్టర్ నారాయణబాబు మాట్లాడుతూ పొగాకు, పొగకుఉ ఉత్పత్తుల వ్యసనానికి గురైన వారు కేన్సర్, గుండెపోటుతో మరణించిన వారి సంఖ్య పెరుగుతున్నదని, కావునా వాటికి దూరంగా ఉండడం శ్రేయష్కరమని చెప్పా రు. జాగృతి ర్యాలీ ప్రదర్శన గ్రామంలో సంచరించి పొగాకు వాడకంతో జరిగే దుష్పరిణామాలు మైకు ద్వారా ప్రజలకు తెలియజెప్పినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో హెచ్ఐఓ వై.వీరారెడ్డి, దంత వైద్యాధికారి డాక్టర్ ప్రియాంకరెడ్డి, పీహెచ్‌సీఓ ఎన్‌సీడీ, సీహెచ్‌ఓ సిబ్బంది, హెల్త్ సెంటర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా హనుమజ్జయంతి

ఆంజనేయస్వామిని పండ్లు, పూలతో అలంకరించిన దృశ్యం

తాడిపత్రిరూరల్,
జూన్ 1 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని కడపరోడ్డులో వెలసిన శ్రీయోగివేమన ఆశ్రమంలో శనివారం హనుమజ్జయంతి వేడుకల ను ఆశ్రమ నిర్వాహకులు విష్ణుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఇందులో భాగంగా ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకాలు, వివిధ పుష్పాలతో అలంకరణ, తది తర పూజా కార్యక్రమాలు నిర్వహి ంచారు. అదేవిధంగా భజన, సుందర కాండ ప్రవచనం, హోమం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

శివాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు

శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జూన్ 1 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలిం గేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉపాల యంలో శని వారం హనుమాన్ జయంతి వేడుకలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనే యస్వామిని వివిధ రకాల పట్టు వస్త్రాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆంజనేయస్వామిని వడమాల తో అలంకరించి ప్రసాదా లను నైవేద్య ంగా సమర్పించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శిం చుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మ, శంకరయ్య శర్మ, గిరిశర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మ, భక్తులు పాల్గొన్నారు.

విరిగిపడిన చెట్లను తొలగించిన పోలీసులు

విరిగిపడిన చెట్లను తొలగిస్తున్న పోలీసులు

యల్లనూరు, జూన్ 1 ప్రభాతవార్త
మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో కురిసిన గాలివానకు రోడ్డుకు అడ్డుగా విరిగి పడిన వేపచెట్లను ప్రజల సహకారంతో యల్లనూరు పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబు ళ్లు బాలరాజు, రవీంద్రారెడ్డిలు స్వయంగా తొలగించారు. గాలి వానకు చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడడం తో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో ప్రజల ఇబ్బం దులను దృష్టిలో వుంచుకుని కానిస్టేబుళ్లు బాలరాజు, రవీంద్రారెడ్డిలు స్పందించారు. ప్రజల సహకారంతో రోడ్డుకు అడ్డుపడిన చెట్లను స్వయంగా తొలగించడం పట్ల ప్రజలు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

హందిహాల్ గ్రామ పంచాయతీ నరేగా పనుల్లో అవినీతిపై తనిఖీ జరపండి
- పంచాయతీ అధ్యక్షుడు గణేష్‌కుమార్ డిమాండ్

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న హందిహాల్ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు యు.గణేష్‌కుమార్

బళ్లారి, జూన్01, ప్రభాతవార్త; తాలూకాలోని హందీహాల్ గ్రామ పంచాయ తీలోని నరేగా తదితర అభివృద్ధి పనుల్లో అనేక అక్రమాలు జరిగినట్లు, నరేగా పనుల్లో పని చేయకు ండానే కూలీ డబ్బులు కొందరి పేరిట వారి ఖాతాలకు జమ కావడం జరిగిందని, పీడీఓ సంధ్యపై చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ అధ్యక్షుడు యు. గణేష్‌కుమార్ డిమాండ్ చేశారు. నగరంలో పత్రికాగోష్ఠిలో మాట్లాడిన ఆయన జిల్లా పంచాయతీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరుకు ఈ మేరకు ఫిర్యాదు చేసినట్లు తెలి పిన ఆయన, గ్రామ పంచాయతీలో సుమారు 1095 జాబ్‌కార్డులు ఉన్నా యని, ఒక పనికి 20 మందిని తీసుకోవాల్సి ఉన్నదని, అయితే వందకు పైగా ఒకే పనిలో కూలీ పని కల్పించారని, గుడదూరు, హందిహాల్ గ్రా మాల్లో జరిగిన నరేగా పనులకు వెళ్లని అనేక మందికి వారి ఖాతాలకు డబ్బు జమచేయడం జరిగిందని, గ్రామ పంచాయతీలో పీడీఓగా పనిచేస్తున్న ఎం.కె.సంధ్య, కార్యదర్శి లింగమూర్తి, తాలూకా పంచాయతీ సహాయక డైరెక్టర్ బసవరాజ్ ఉన్నా ఈ విధంగా అవినీతి జరగడం కనిపించిందని, లింగప్ప అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా నరేగా పనుల్లో అవినీతి జరిగినట్లు తేలిందని సాక్ష్యాధారాలతో బయటపెట్టాడని చెప్పారు. తమ గ్రామ పంచా యతీలో ఇంకా అనేక అభివృద్ధి పనుల్లో నిధులు దుర్వినియోగం జరిగిందని, వాటిపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లింగప్ప మాట్లాడుతూ గ్రామంలో గోకట్ట నిర్మాణ పనులు జరిగాయని, అయితే అటువంటి పనులు గ్రామంలో జరగలేదని, ఏడుగురికి పని కల్పించినట్లు రికార్డుల్లో నమోదు చేసి వారికి కూలీ డబ్బు విడుదల చేయడం జరిగిం దన్నారు. ఆశాబీ, గాదెమ్మ, రుద్రప్ప తదితరులకు పని చేయకుండానే నరేగా కూలీ డబ్బు జమ చేసినట్లు తెలిపిన ఆయన, 881 మందికి కూలీ లాగిన్ చేసినట్లు, దీనిపై సమగ్ర విచారణ జరపాలని, ఇతర పనుల్లోనూ అవకతవ కలు కనిపిస్తున్నాయని, సమగ్ర విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో గ్రామానికి చెందిన గజ్జల్లి లింగప్ప పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కొత్తచెరువు మండల వైసిపి కన్వీనర్ మృతి.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

పుట్టపర్తి రూరల్ జూన్ 01 ప్రభాతవార్త
పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతిగ్రామ్ సత్యసాయి ఎయిర్పోర్ట్ సమీపంలో రామాలయం వద్ద ద్విచక్రవాహనం బొలెరో ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. కొత్తచెరువు నుండి పుట్టపర్తి కి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఎదురుగా బులోరా వాహనం వచ్చి ఢీ కొట్టనట్లు స్థానికులు తెలిపారు.వైసిపి పార్టీ కొత్తచెరువు మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి(55)గా స్థానికులు గుర్తించారు.ఘటన జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన సత్యసాయి సూపర్ హాస్పటల్‌కి తరలించారు.పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పుట్టపర్తి నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో వైసిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఆంజనేయస్వామిని అలంకరించిన దృశ్యం

యల్లనూరు, జూన్ 1 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కోట వీధిలో వెలసిన శ్రీఆంజ నేయ స్వామి దేవాల యంలో శని వారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషే కా లు, అర్చనలు, తదితర పూజ లు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించ ుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామిని అలంకరించిన దృశ్యం

అమడగూరు, జూన్ 1 ప్రభాతవార్త
మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండ ́రామస్వామి, శ్రీఅభ యాంజనేయస్వామి, మహమ్మ దాబాద్ పిచ్చలకొండ వీరాంజ నేయస్వామి, అమడూరు శ్రీపం చముఖ ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం శ్రీహనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా అర్చకులు గురురాఘవేంద్రనందన్ స్వామి వారికి అభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరణలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆయా ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు పంచామృతం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

మండల వ్యాప్తగా ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు



హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని అలంకరించిన దృశ్యం

గాండ్లపెంట,
జూన్ 1 ప్రభాతవార్త
మండల వ్యాప్తంగా పలు ఆంజినేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడు కలను ఘనంగా నిర్వహి ంచా రు. మునగలవారిపల్లి గరు డాంజినేయస్వామి, గాండ్లపె ంట, బొలుగుట్లపల్లి, వేపరా ల, కోటూరు, రెక్కమను, ఆంజినేయ స్వామి ఆలయాల్లో భక్తులు స్వామి వారికి అభిషేకం కుంకు మార్చన తమలపాకులతో ఆకు పూజ చేశారు. వివిధ రకాల పూలతో పూల హారాలు వేసి టెంకాయలు కొట్టిన మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల్లో భక్తులు భజనలు చేశారు. స్వామివారి చిత్రప టాన్ని ఊరేగించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

గాండ్లపెంట, జూన్ 1 ప్రభాతవార్త
మండలంలోని కటారుపల్లి గ్రామంలో పోలీసులు ప్రజలకు సంఘ కార్యక్ర మాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధం గా గ్రామంలో మద్యం విక్రయించినగాని, టపాసులు పేల్చినాకానీ వారిపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు రామయ్య ప్రజలకు తెలియజేశారు.

ఉపాధి కూలీలకు పనిముట్లు అందజేయాలి

ఉపాధి హామి కూలీలతో సమావేశమైన పెద్దన్న

గోరంట్ల
జూన్ 01 ప్రభాతవార్త
గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం లో పనిచేయు కూలీలకు పని యుట్లు అందజేయా లని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న డిమాండ్ చేశాడు .గోరంట్ల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో పనులు చేపడుతున్న ఉపాధి కూలీలతో కార్మికజిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మండల నాయకులు స్వర్ణలత శనివారం సమావేశం అయ్యారు ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కూలీలకు పనిభారం పెరుగుతున్నాయని ఇవ్వాల్సిన అదనపు వేతనాలు కనీస వసతులు (నీళ్లు,మజ్జిగ,మెడికల్ కిట్ నిడ మస్టర్ రవాణా చార్జీలు పనిముట్లు పదును చార్జీలు) ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.టత 10సంవత్సరాల కాలంలో ఉపాధి హామికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు తగ్గాయని రాబోవు కాలంలో ఉపాధి హామి పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతుందని తెలిపారు.కూలీలు ఐక్యంగా కలిసి ఉపాధి హామి పథకాన్ని కాపాడుకొవాలని పిలుపునిచ్చారు.

శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

శ్రీకృష్ణదేవరాయల కళాశాల ముఖచిత్రం

గోరంట్ల,
మే జూన్ 01 ప్రభాతవార్త
గోరంట్ల పట్టణంలోని శ్రీ కృష్ణదేవరాయల జూనియర్ కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి తెలుగు ఇంగ్లీష్ మీడియంలలో అడ్మి షన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు. ఎంపిసి,బైపిసి, సిఈసి ,హెచ్ఈ సి,మరియు ఎంఈసి, గ్రూపులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు అవసరమైన సర్టిఫికెట్‌లతో కళాశాల నందు సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చునన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులకు జూన్ ఒకటో తారీకు నుండి తరగతులకు ప్రారంభమైనందున హాజరుకావాలని ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలియజేశారు.

04ATP01_04ATP01.qxd 01-06-2024 PM 10:36 Page 1

జెఎన్‌టియు, పాలిటెక్నిక్ కళాశాలల ఆవరణాల్లో కలియ తిరిగిన ఎస్పీ

జెఎన్‌టియు, పాలిటెక్నిక్ కళాశాలల ప్రాం గణాల్లో కలియ తిరుగుతున్న ఎస్పీ, బలగాలు

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి

కౌంటింగ్ జరిగే జెఎన్టఇయుల్లో పటిష్టంగా కొనసాగుతున్న భద్రత తోపాటు ఆప్రాంగణంలోపల, వెలుపల ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, బందోబస్తు చర్యలను ఎస్పీ స్వయంగా సమీక్షించారు. ఈ రెండు కళాశాలల ప్రాంగణాల్లో కలియ తిరిగి ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న పార్కింగ్ స్థలాలను పరిశీలించి మెరుగైన చర్యల కోసం అధికారులకు పలు సూచనలు చేశారు. జెఎన్‌టియులోకి వెళ్లొచ్చే ందుకు ఎంట్రీ, ఎగ్జిట్ దారులు మినహాయించి మిగతా మార్గాలేవీ లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీని వల్ల ఎన్నికల అధికా రుల అనుమతి ఉన్నవారు మాత్రమే పోలీసుల తనిఖీల గుండా కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లొచ్చే లా చర్యలు తీసుకున్నారు. జెఎన్‌టియుకి చుట్టూ ఉన్న ప్రహారీ గోడలోపల, వెలుపల భద్రతను సమీక్షించారు. ప్రహారీ గోడకు రెండు వైపులా రాళ్లు, కట్టెలు లేకుండా చూడాలని, పటిష్టమైన బందోబస్తు చేపట్టేలా ఆదేశా లు జారీ చేశారు. పోటీ అభ్య ర్థుల వాహనాల పార్కింగ్‌ను జెఎన్టఇ యులోని ఆయా కౌంటింగ్ కేంద్రాల వద్ద నున్న నిర్దేశిత పార్కింగ్ స్థలాల్లో నిలుపుకునేలా, మిగతా కౌంటింగ్ ఏజెంట్ల వాహ నాలను, పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో పార్కింగ్ చేసేలా ఏర్పాటు చేయమని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అనంత పురం, ఏఆర్ డిఎస్పీలు, టివివి.ప్రతాప్, మునిరాజ, సిఐలు రెడ్డప్ప, క్రాంతికుమార్, ధరణికిశోర్, ప్రతాప్‌రెడ్డి, నారాయణరెడ్డి వెళ్లారు.

చక్రాయుపేటలో మలేరియా మాసోత్సవాలు

జిల్లా మలేరియా అధికారి ఓబులు

ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

మాలథియన్ మందు స్ప్రేయింగ్ చేస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని చక్రాయుపేట గ్రామంలో శనివారం మలేరియా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మలేరియా అధికారి ఓబులు, సహాయ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి 30వ తేది వరకు మలేరియా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఇంట లోని నీటి నిల్వలను వారానికి రెండుసార్లుశుభ్ర పర్చుకోవాలని, నీటి నిల్వలపై మూతలు ఉంచుకోవాలని ఇంటి చుట్టూ ఉండే పరిసరాలలో దోమలు వృద్ధిచెందా ఉండాలంటే పాత డబ్బాలు, ప్లాస్టిక్ గ్లాసులు, తాగి పడేసిన కొబ్బరి బోండాలు ఉండకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. ఆరోగ్య సిబ్బంది అందరూ దోమల వల్ల వచ్చే జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని తెలియజేశారు.

.డాక్టర్ శంకర్‌నాయక్ : తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజలు దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఉమా శంకరమ్మ మాట్లాడుతూ.. మలేరియా వ్యతిరేక మాసోత్సవాలలో ఆరోగ్య సిబ్బందితోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలుకూడా పాల్గొని ప్రజలకు అవగా హన కల్పించాలనికోరారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ మాలతియన్ స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా సహాయ అధికారి సత్యనారాయణ, సామాజిక ఆరోగ్య అధికారి గంగాధర, అనం తపురం సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీరామ్ మూర్తి, అశ్వర్థనారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, వైద్య సిబ్బ ంది, హెల్త్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విత్తన దుకాణాలపై విజిలెన్స్ అధికారుల విస్తృత తనిఖీలు

తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఎస్. మాసుమ్ బాషా వారి ఆదేశాల మే రకు అధికారులు సిఐ వి.వెం కటరమణ, జె.వాసుప్రకాష్, వ్యవ సాయాధికారి, సిబ్బంది, శశికళ, ఎంఎఓ, అనంతపురం(ఎం) కలసి అనంతపురం పట్టణంలో కోకిల సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్, ఆర్‌టిసి బస్టాండ్‌రోడ్డు, శ్రీకంఠం సర్కిల్, అనంతపురం, శ్రీలేఖ ఫెర్టిలైజర్స్ ఆర్టిసి బస్టాండ్, అనంతపురం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రొడ్యూస్ సర్టిఫికెట్ చూపించకపోవడం, భౌతిక నిల్వలలో స్టాక్ వ్యత్యాసాలను, స్టాక్ బోర్డు,రిజిస్టర్‌లను సరిగా నిర్వర్తించక పోవడం గుర్తించడం జరిగిందని తెలిపారు. అందుకుగాను సీడ్ యాక్ట్ 1966 అండ్ సీడ్ కంట్రోల్ ఆర్డెర్ 19 83 చట్టం ప్రకారం 7.10 కెజిల విత్తనాలు సుమారు 40,160 విలువ గల స్టాక్‌నకు స్థానిక వ్యవసాయాధికారి ద్వారా స్టాప్ సేల్ నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.

అనంతపురం టూ టౌన్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్

కేంద్ర సాయుధ బలగాలచే సమస్యాత్మక కాలనీల్లో కొనసాగిన కవాతు

ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాల మే రకు అనంతపురం నగరంలోని టూ టౌన్ సిఐ క్రాంతి కుమార్ పర్యవేక్షణలో కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిం చారు. సమ స్యాత్మక కాలనీలైన స్థానిక నాయక్‌నగర్, కృపా నందనగర్‌లలో కవాతు కొనసాగి ంది. అనంతరం ఆయా కాలనీల ప్రజలతో మాట్లాడి కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని, కౌంటింగ్ తర్వాత కూడా గెలుపోటముల ప్రభావం చూపకుండా అందరూ ప్రశాంతంగా మెలగాలని సూచించారు.

ఘనంగా నీలం సంజీవరెడ్డి వర్ధంతి వేడుకలు

నీలం సంజీవరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

మాజీ రాష్ట్రపతి, మాజీ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం నియోజకవర్గ పరిధిలోని గార్ల దిన్నె మండలం కల్లూరు గ్రామం లో ఆయన విగ్రహానికి మాజీ ఏడిసిసి బ్యా ంకు చైర్మన్ తరిమెల కోనారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు శాంత కుమార్‌రెడ్డి, ఒడుగూరు వెంకటరాము డు, ప్రతాప్‌రెడ్డి, చంద్రనాథ్‌రెడ్డి, శరత్‌రె డ్డి, గొల్లారెడ్డి, సుధాకర్, శీన, సురేష్ బా బు, గవ్వల నల్లప్ప తదితరులు పాల్గొ న్నారు.

కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పామిడి, జూన్ 01 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ కోట వరాంజ నేయస్వామి దేవాల యం నందు దేవాలయ కమిటీ సభ్యులు, శ్రీ సీతారాములు ఆంజనే యస్వామి విగ్రహ దాత ఇల్లూరి చితంబరయ్య విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో శనివారం శ్రీ సీతా రాముల కళ్యాణోత్స వం వందలా దిమంది భక్తుల మధ్య కన్నుల పండువగా సాగింది. ఆలయ అర్చకులు శ్రీ సీతా రాముల ఉత్స వ విగ్ర హాలను ప్రత్యేకంగా అలం కరించి వేదమంత్రాలను వల్లిస్తూ శాస్త్రోక్తంగా కళ్యాణోత్స వాన్ని చేపట్టా రు. కళ్యాణోత్స వానికి విరివిగా తరళివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టి స్వాముల వారి కృపకు పాత్రులవుతూ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. శ్రీ సీతాములు, ఆంజనేయస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల రద్దీతో దేవాలయం కిటకిటలాడింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి

ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శన మిస్తున్న శ్రీ కోట వరాంజనేయస్వామి.

పామిడి, జూన్ 01 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ కోట వరాంజ నేయస్వామి, శ్రీ అనఘా ఆత్రేయ దత్త దేవాలయం, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, గ్రామీణ ప్రాంతాల్లోని శ్రీ ఆంజనేయస్వాముల దేవాల యాల్లో శనివారం శ్రీ హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహి ంచారు. ఆయాదేవాలయాల్లోని ఆర్చకులు స్వాముల వారిని ప్రతే ్యకంగా అలంకరించి పూజలు జరిపారు. వేకువజామున దేవాలయాలకు చేరుకున్న భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేపడుతూ తమ మొక్కుబడులను సమరి ్పంచుకుని స్వాముల వారి కృపకు పాత్రులవ్వగా అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్వాముల వారిని పురవీధుల్లో ఊరేగిం చారు. ఇదిలావుండగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు బొల్లు శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు బొల్లు వెంకట్రామిరెడ్డి, సభ్యులు గాధిలింగగౌడ్, కే.నారాయణమూర్తి, అడ్వకేట్ శ్రీనివాసులు స్వాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.

సిండికేట్‌నగర్‌లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

హనుమాన్ జయంతి సందర్భంగా గుడిలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జూన్ 01 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం సిండికేట్‌నగర్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో అంజినేయస్వామి చిత్రపటాని ఊరిలో ఉరేగిస్తు భక్తులు భజ నాలు చేసి అనంతరం అంజినేయస్వామి దేవాలయంలో గ్రామ పెద్దలు,గుడి ధర్మకర్తలు, ప్రజలు, భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు,హోమాలు నిర్వహించి హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి ధర్శించుకుని ఆయన ఆశీస్సులు అందుకుని తీర్థప్రసాదలుస్వీకరించారు. అనంతరం గుడి ధర్మ కర్తలు,గ్రామ పెద్దలు, స్వామివారి ధర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు.

జగన్‌కు స్వాగతం పలికిన ప్రకాష్‌రెడ్డి

సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో

విదేశీ పర్యటన ముగించుకొని శనివారం ఉదయాన్నే గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగ న్‌మోహన్‌రెడ్డికి రాప్తాడు ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలవ్వాలి

హిజ్రా గౌతమి రక్తదానం చేస్తున్న దృశ్యం

హిజ్రా గౌతమికి ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 1 ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలో వున్నటువంటి ఆంజనేయస్వామి దేవస్థానం పరిసరాల్లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆలయ కమిటీ ధర్మకర్త పరుచూరి రమేష్‌బాబు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత భరత్, అర్బన్‌బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానికి ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పేర్కొన్నారు. సమాజంలో ప్రతిక్షణం ఏదో ఒక విధంగా ప్రమాదానికి గురై ఎంతో మందికి సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా మనం దానం చేసే ఒక యూనిట్ రక్తం ద్వారా ముగ్గురు నిండు ప్రాణాలను కాపాడ వచ్చన్నారు. అలాగే యువత కూడా ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేయాలని పేర్కొన్నారు. హనుమంతుడు సంజీ విని తీసుకొచ్చి లక్ష్మణుని ప్రాణాలను ఆనాడు ఎలా కాపాడాడో అలాగే స్వచ్ఛంధంగా ఎంతో మంది హనుమాన్ భక్తులు రక్తదానం చేసి ఎంతో మందికి ప్రాణ దాతలయ్యారు. ఇందులో భాగంగా గౌతమి అనే హిజ్రా స్వచ్ఛంధంగా రక్తదానం చేసి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయమారుతి స్వచ్ఛంధ సేవకుడు రఘుయాదవ్, రెడ్‌క్రాస్ సిబ్బంది, వాలంటీర్ సాకే రాజా, జాతీయ యువ వాలంటీర్ జి.నందిత, తదితరులు పాల్గొన్నారు.

దుర్గాంజినేయస్వామిని దర్శించుకున్న వీరాంజినేయులు

పూజా కార్యక్రమంలోవైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు

వీరాంజినేయులును సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని దుర్గాంజినేయ కొండపై వెలసిన హనుమంతున్ని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వీరాంజినేయులును సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు వెలకట్టలేనివి

- జిల్లా ఎస్పి మాధవరెడ్డి

పదవీవరమణ పొందిన పోలీసులను సన్మానిస్తున్న జిల్లా ఎస్పి

పుట్టపర్తి రూరల్ జూన్ 01 ప్రభాతవార్త

పోలీస్‌శాఖలో మీరందించిన సేవలు వెలకట్టలేనివని జిల్లాఎస్పి మాధవరెడ్డి పేర్కొన్నారు.ఈ రోజు పదవీ విరణ పొందిన ఆర్‌బిఐ వేంకటేశ్వర్లు,ఏఎస్సైలు రామూర్తి,రామచంద్ర,ఇబ్రహీం ఖలీల్ భాషాలు శనివారం పదవీవిరమణ పోందారు.వీరికి జిల్లా పోలీస్ కార్యలయంలోని కాన్ఫరెన్స్ హల్లో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్‌శాఖలో ఉద్యోగ భాద్యతలు నిర్వర్ధించి కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందించారని ఈరోజు పదవీ విరమణ పొందిన మీరు ఆయురారోగ్యాలతో సంతోషాలతో ఉండాలని ఎస్పి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పదవీ వరమణ పొందిన వారిని జిల్లా ఎస్పి దుశ్శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆత్మీయ విడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి విష్ణు,ఏవో సుజాత,ఏఆర్ఐలు చంద్రశేఖ ర్,రవి కుమార్, సూపరిండెంట్స్ సరస్వతి,ఏఎస్సై షౌకత్‌వలి,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతినిలయంలో మోబైల్ డెంటల్ క్లినిక్ ప్రారంభం

ఆసుపత్రి వాహనాన్ని ప్రారంభిస్తున్న ట్రస్ట్ సభ్యులు

పుట్టపర్తి రూరల్ జూన్ 01 ప్రభాతవార్త

ప్రముఖ్య ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి పవిత్రపర్తి యాత్రగా తమిళనాడులోని కడలూర్,విలుప్పురం,పుదుచ్చెరి,మరియు మైలాడుతురై లకు చెందిన 1500 మంది భక్తులు పుట్టపర్తికి విచ్చేశారు.ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనం తరం తమిళనాడు సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు నరసింహన్ మరియు శంకర్ చేయు సేవాకార్యక్రమాల గురించి వివరించారు.ఈ సంద ర్భంగా తమిళనాడు సేవాసంస్థల ఆధ్వర్యంలో మోబైల్ డెంటల్ ఆసుపత్రి వాహనాన్ని ట్రస్ట్ సభ్యులు చక్రవర్తితో కలిసి మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు.ఈ ఆసుపత్రి ద్వారా తమిళనాడు,కర్ణాటక,ఉత్తర కన్నడ జిల్లాల్లో పనిచేయనుందని తెలిపారు.అనంతరం భజనలతో కార్యక్రమం ముగిసింది.

ఈవిఎంల భద్రతను పరిశీలించిన బండారు శ్రావణిశ్రీ

ఈవిఎంలు భద్ర పరిచిన కేంద్రాన్ని పరిశీలిస్తున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మ డి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ శనివారం జిల్లా కేంద్రంలోని జెఎన్‌టియు కళాశా లలో ఈ విఎంలు భద్ర పరిచిన కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక గది లో ఈ విఎంలు భద్రపరిచిన కేంద్రాలలోని కెమెరాల ద్వారా ఏర్పాటు చేసిన వాటిని పరిశీలిం చారు. ఆమె వెంట టిడిపి నాయకురాలు బండారు కిన్నెర శ్రీ పాల్గొన్నారు.

రాచానపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి

హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,జూన్ 01 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లిలో హనుమాన్ జయంతి సందర్భంగా అంజినేయస్వామి దేవాలయంలో గ్రామ పెద్దలు,గుడి ధర్మకర్తలు ,ప్రజలు, భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు,హోమాలు నిర్వహించి హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి ధర్శించుకుని ఆయన ఆశీస్సులు అందుకుని తీర్థప్రసాదలు స్వీకరించారు. అనంతరం గుడి ధర్మకర్తలు,గ్రామ పెద్దలు స్వామివారి ధర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు.

ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

ప్రత్యేకంగా అల ంకరించిన లక్ష్మి చెన్నకేశవస్వామి

ప్రత్యేక అలంకరణలో హనుమంతుడు

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా మండల వ్యా ప్తంగా స్వామి భక్తులు ఘన ంగా పండుగను జరు పుకు న్నారు. మండల కేంద్రం లోని దిద్దుకయలు కోట ఆంజినేయస్వామి, లక్ష్మి చెన్నకేశవస్వామి, దుర్గా ంజినేయస్వామి కొండపై ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తాదులకు అన్నప్రసాద వితరణ గావించారు. స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు.

సబ్సీడి విత్తన కాయలను సద్వినియోగం చేసుకోండి

ఆర్‌బికే లో స్టాకు వివరలు తెలసుకుంటున్న జిల్లా వ్యవసాయ అధికారి

గోరంట్ల జూన్ 01 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తన వేరుశనగ కాయలను ప్రభుత్వం ద్వారా సబ్సీడి పద్ధతిలో అందజేస్తామని ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనకా యలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు తెలిపారు.వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం గోరంట్ల మండలంలోని మల్లాపల్లి గ్రామ పంచాయితీ నందు వేరుశనగ కాయలు పంపిణీ కార్యక్రమం తనిఖీ చేశారు. అదేవిధంగా విత్తనాల నాణ్యత పై రైతులతో అడిగి తెలసుకున్నారరు.విత్తన కాయలు అవసరమైన రైతులందరూ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకొవాలని పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతులందరికీ విత్తన కాయలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణ, ఏఈ మల్లికార్జున,ఆర్‌బికే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.